ప్రజల మాట ప్రగతి బాట





జనగామ సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామ ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం



జనగామ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి సత్యవతి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి, రాజయ్య, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తదితరులు

# జన చేతనం.. జయ కేతనం

**జనగామ, భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభలు సూపర్ సక్సెస్**



జనగామ ప్రజా ఆశీర్వాద సభకు బోనాలతో భారీ ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి





- కాంగ్రెస్‌ను తూర్పారబట్టిన సీఎం కేసీఆర్
- ఆలోచింపజేసిన గులాబీ బాస్ ప్రసంగం





భువనగిరి ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, చిత్రంలో అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తదితరులు

**జనగామ, భువనగిరిలో** సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. అంచనాలకు మించి జనం తరలిరావడంతో గులాబీ శ్రేణుల్లో నూతనోత్తేజం కనిపించింది. కాంగ్రెస్‌ను తూర్పారబడుతూ సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగం ప్రజలను ఆలోచింపజేసింది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తున్నప్పుడు భారీగా స్పందన వచ్చింది. ప్రతి అంశాన్ని వివరిస్తున్నప్పుడు జనం చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన నష్టాన్ని, ఆ పార్టీ వల్ల ముందున్న ప్రమాదాన్ని వివరించిన సీఎం కేసీఆర్.. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని కండ్లకు కట్టారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రైతుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తెలంగాణ ఏర్పడక ముందు వారు పడిన తిప్పలను వివరించారు. తాను కూడా రైతు బిడ్డనేనంటూ.. రైతుల బాధలు తనకు తెలుసని చెప్పారు. ధరణి ద్వారా అన్నదాతల కష్టాలు తొలిగిపోయాయని పేర్కొన్నారు. దేశంలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ధరణిని తీసేస్తామంటూ.. అన్నదాతలకు మూడు గంటల కరెంటు చాలని అనేటోళ్లకు బుద్ధి చెప్పాలన్నారు. **- జనగామ, యాదాద్రిభువనగిరి, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)**



తన పాటలతో సభను ఉత్తేజపరిచిన ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న





సీఎం కేసీఆర్‌కు జ్ఞాపికలను అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



భువనగిరి ప్రజా ఆశీర్వాద సభలో జనసందోహం

